Notice, is therefore given to the Borrower(s) / Co-Borrower(s)/ Guarantor(s), as mentioned herein above, calling upon them to make payment of the total outstanding amount as shown herein above, against the respective LAN, within 60 days of publication of this notice. In case of failure to make payment of the total outstanding amount together with interest by the respective Borrower(s) / Co-Borrower(s)/ Guarantor(s), ARCIL shall be constrained to take possession of the above described property u/s. 13(4) for SARFAESI Act. Further, steps are also being taken for service of notice in other manners as prescribed under the Act and the rules made hereunder. You are put to notice that the said mortgage can be redeemed upon payment of the entire amount due together with costs, charges and expenses incurred by ARCIL at any time before the date of publication of notice for public auction or private treaty for transfer by way of sale, as detailed in Section 13(8) of the SARFAESI Act.

Take note that in terms of s.13(13) of the SARFAESI Act, you are hereby restrained from transfering and/or dealing with the Secured Properties in any manner by way of sale, lease or in any other manner.

Place: Telangana
Date: 21.11.2026

Sd/-, Authorised Officer
Asset Reconstruction Company (India) Ltd., (In capacity as Trustee)

శాట్ అవినీతిపై సీఐడీ విచారణ జరిపించాలి

ఎల్బీ స్టేడియం ముందు ధర్నాలో స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ డిమాండ్



ఎల్బీ స్టేడియం ముందు ధర్నాలో మాట్లాడుతున్న అంతర్జాతీయ క్రీడాకారుడు బాబులాల్

నవతెలంగాణ-హైదరాబాద్:

తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (శాట్) అవినీతిమయంగా మారిందని, ఈవెంట్ల పేరిట దోచుకున్న డబ్బును వెనక్కి తీసుకునేందుకు శాట్ నిధుల వ్యయంపై సీఐడి విచారణ చేపట్టాలని స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. క్రీడా రంగ సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం ఎల్బీ స్టేడియం ముందు స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. క్రీడాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బాబులాల్ ఈ సందర్భంగా ధర్నాలో మాట్లాడుతూ.. 'తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రీడా రంగానికి తీరని అన్యాయం జరుగుతోంది. ఇప్పటివరకు ఒక్క కోచ్ పోస్టును భర్తీ చేయలేదు. బడ్జెట్‌లో క్రీడలకు కేటాయింపులు భారీగా పెరిగినా, ఆ నిధులను అభివృద్ధి పనులకు వినియోగించడం లేదు. వందల్లో ఉన్న కోచింగ్ ఫీజును వేలల్లో పెంచారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను ఈవెంట్ల పేరిట దోచుకుంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా శాఖలో అవినీతిపై సీఐడీ విచారణకు ఆదేశించాలి. శాట్‌లో డిప్యుటేషన్‌లో పని చేస్తున్న అర్హత లేని ఉద్యోగులను వెంటనే వెనక్కి పంపించాలి. క్రీడా రంగ అభివృద్ధికి తక్షణమే కోచ్‌ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని' డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ప్రతినిధులు రాజేష్, వినోద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ల సెలక్షన్ లిస్ట్ సవరించండి : హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్



అన్ని అర్హతలుండి మెరుగైన ర్యాంకులు సాధించిన అభ్యర్థులకు సాంకేతిక కారణాలతో ఉద్యోగావకాశాలు నిరాకరించడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-1, గ్రేడ్-2 పోస్టుల భర్తీకి సంబంధించి 2025 మార్చి 17న విడుదల చేసిన ప్రొవిజనల్ ఎంపిక జాబితాను సవరించాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. బీఎడ్ ఫలితాలు ప్రకటించిన తేదీని కాకుండా వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన తేదీని పరిగణనలోకి తీసుకుని తమ అభ్యర్థిత్వాలను తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ ఎనిమిది మంది దాఖలు చేసిన పిటిషన్లపై ఈ మేరకు తీర్పు వెలువరించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం 2022 డిసెంబరు 21నే ఫలితాలు ప్రకటించి ప్రొవిజనల్ సర్టిఫికెట్లు జారీ చేసిందనీ, వెబ్‌సైట్‌లో మాత్రం డిసెంబరు 30న అప్‌లోడ్ చేసిందని పేర్కొంది. నోటిఫికేషన్ డిసెంబరు 23న జారీ అయినందున అభ్యర్థులు అప్పటికే అర్హత సాధించినట్లేనని తెలిపింది. తక్కువ అర్హత ఉన్నవారికి ఎంపిక జాబితాలో చోటు కల్పించి, అర్హులను పక్కనపెట్టడం సరికాదని పేర్కొంటూ నాలుగు వారాల్లో జాబితాను సవరించాలని ఆదేశించింది.

ఖైరతాబాద్ ఉప ఎన్నిక నిర్వహణకు ఆదేశించండి : హైకోర్టులో బీజేపీ నేత రామచంద్రారెడ్డి పిటిషన్ దాఖలు

ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేలా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలని కోరుతూ బీజేపీ నేత చింతల రామచంద్రారెడ్డి హైకోర్టులో మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. దానం నాగేందర్ ఎన్నికను రద్దు చేసి తనను ఎమ్మెల్యేగా ప్రకటించాలని కోరుతూ కాంగ్రెస్ అభ్యర్థి పి.విజయారెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌లో ఈ మధ్యంతర దరఖాస్తు వేశారు. బీఆర్ఎస్ తరఫున గెలిచిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడిందనీ, ఆ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించిందని పిటిషనర్ తరఫు వాదనలు పేర్కొన్నాయి. దీంతో ఎన్నికల పిటిషన్‌పై విచారణ కొనసాగించాల్సిన అవసరం లేదనీ, నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే లేకపోవడంతో ప్రజా సమస్యల పరిష్కారానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై స్పందన తెలియజేయాలని ఎన్నికల పిటిషన్ దాఖలు చేసిన అభ్యర్థికి నోటీసులు జారీ చేసిన హైకోర్టు, డిసెంబరు నాలుగో తేదీలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

అండాల అక్రమ సేకరణ కేసుల్లో తీర్పు వాయిదా

అండాల అక్రమ సేకరణ వ్యవహారానికి సంబంధించి మూడు పోలీసు కమిషనరేట్ల పరిధిలో నమోదైన ఎనిమిది కేసుల్లో నిందితులు దాఖలు చేసిన ముందస్తు బెయిలు పిటిషన్లపై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. సుమారు 30 నుంచి 40 మందికి పైగా నిందితులు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సుదీర్ఘ వాదనలు జరిగాయి. చట్టప్రకారమే అండాల సేకరణ, నిల్వ, సంతానోత్పత్తి ప్రక్రియలు నిర్వహిస్తున్నామనీ, వైద్య వృత్తిలో ఉన్నవారిని దర్యాప్తు పేరుతో అరెస్టు చేసి వేధించడం సరికాదని పిటిషనర్లు వాదించారు. మరోవైపు ఇది తీవ్రమైన నేరమనీ, మానవ అక్రమ రవాణా పరిధిలోకి వస్తుందనీ, బెయిలు మంజూరైతే ఆస్పత్రుల్లోని ఎలక్ట్రానిక్ రికార్డులను తారుమారు చేసే అవకాశం ఉందని ప్రాసిక్యూషన్ పేర్కొంది. మహిళలకు అధిక సంఖ్యలో అండాలు ఉత్పత్తి అయ్యేలా హార్మోన్ ఇంజెక్షన్లు ఇవ్వడంపై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. తీర్పు వెలువడే వరకు నిందితులు ఆస్పత్రులకు వెళ్లరాదని ఆదేశిస్తూ, అప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకుండా దర్యాప్తు కొనసాగించాలని సూచించింది. బెయిల్ పిటిషన్లపై సోమవారం ఉత్తర్వులు జారీ చేస్తామని హైకోర్టు ప్రకటించింది.



ఆరోగ్యరంగాన్ని ప్రపంచానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆరోగ్య రంగంలో తెలంగాణను ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఈ లక్ష్య సాధనలో ప్రభుత్వ, ప్రయివేటు వైద్యులు, ఆస్పత్రుల యాజమాన్యాలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో హైదరాబాద్‌కున్న వైద్యరంగ సామర్థ్యాన్ని మరింత విస్తరించి, మెడికల్ టూరిజంలో నగరాన్ని గ్లోబల్ హబ్‌గా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. గురువారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గ్లోబల్ సమ్మిట్ హెల్త్ కేర్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అందులో మంత్రి రాజనర్సింహ మాట్లాడుతూ...తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న గ్లోబల్ సమ్మిట్‌లో హెల్త్‌కేర్ రంగ ప్రతినిధులంతా భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. మెడికల్ టూరిజం అభివృద్ధికి ప్రయివేటు రంగంతోపాటు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. సనత్‌నగర్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్, నిమ్స్, అల్వాల్ టిమ్స్, కొత్తపేట టిమ్స్‌లలో ఇంటర్నేషనల్ మెడికల్ టూరిజం వార్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అత్యుత్తమ వైద్య నైపుణ్యాలు, మౌలిక సదుపాయాలను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా విదేశీ రోగులకు కూడా నాణ్యమైన వైద్య సేవలు అందించవచ్చన్నారు. మెడికల్ టూరిజం అభివృద్ధి కోసం ఆరోగ్యశాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. జాయింట్ రీప్లేస్‌మెంట్, న్యూరో సర్జరీ, కార్డియో థొరాసిక్ సర్జరీ వంటి ప్రత్యేక వైద్య విభాగాల్లో ప్రభుత్వ సర్వీసులో కొత్తగా చేరే వైద్యులకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు కిమ్స్-సన్‌షైన్ ఎమ్‌డీ డాక్టర్ గురువా రెడ్డి, ఇతర వైద్యులు హామీనిచ్చారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో హానరరీ ప్రొఫెసర్లుగా సేవలందించేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ..ప్రయివేటు రంగంలోని అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు, నైపుణ్యాలను తప్పకుండా వినియోగించుకుంటామని తెలిపారు. సమావేశంలో తెలంగాణ ఫార్మా ఉపాధ్యక్షులు, కౌన్సిల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కొండపల్లి సాహితి, కిమ్స్-సన్‌షైన్ ఎమ్‌డీ డాక్టర్ గురువా రెడ్డి, ఫిక్కీ మెంబర్ సర్జన్ కెప్టెన్ డాక్టర్ విజయ్ కుమార్, రెయిన్‌బో హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్, యూఎన్ మాజీ అధికారి డాక్టర్ శివ దుబిశెట్టి, యశోద హాస్పిటల్ ప్రతినిధి డాక్టర్ దశరథ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రేపు నేపాల్ ప్రధాని రాక

ఖాట్మండు : నేపాల్ ప్రధాని బాలేంద్ర షా ఆదివారం నుంచి రెండు రోజుల పాటు భారత్‌లో పర్యటిస్తారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు ఆయన ఆ దేశంలో పర్యటిస్తారని నేపాల్ విదేశాంగ శాఖ శుక్రవారం తెలియజేసింది. మార్చి 27న నేపాల్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత షా తొలిసారి అధికారిక ద్వైపాక్షిక విదేశీ పర్యటన జరుపుతున్నారు. ఐరాస సర్వసభ్య సమావేశంలో పాల్గొనేందుకు ఆయన సెప్టెంబరులో అమెరికా వెళ్లారు. కాగా షా వెంట 34 మంది సభ్యుల ప్రతినిధి బృందం కూడా భారత్ వెళుతోంది. ఈ బృందంలో ఆర్థిక మంత్రి స్వర్ణిమ్ వాగ్లే, విదేశాంగ మంత్రి శిశిర్ ఖానల్ సభ్యులుగా ఉంటారని విదేశాంగ కార్యదర్శి అమ త్ బహదూర్ రాయ్ విలేకరులకు చెప్పారు.

ఆర్టీసీలో 63 మందికి పదోన్నతులు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



ఆర్టీసీ హైదరాబాద్ జోన్ పరిధిలో 63 మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రో షా ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. టీజీఎస్ ఆర్టీసీ హైదరాబాద్ జోన్‌లో 63 మందికి పదోన్నతులు ఇస్తూ ఈడీ ఖుస్రోషాఖాన్ ఆదేశాలు జారీచేశారు. మొత్తం 63 మందిలో 28 మందికి జూనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్), 27 మందికి జూనియర్ అసిస్టెంట్ (పర్సనల్), మరో ఎనిమిది మందికి డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్)గా పదోన్నతులు కల్పించారు. జూనియర్ అసిస్టెంట్ (ఫైనాన్స్)గా పదోన్నతి పొందిన 28 మందిలో 23 మంది కండక్టర్లు, ముగ్గురు డ్రైవర్లు, ఇద్దరు ఆఫీసర్లు (ఆర్‌సీలు) ఉన్నారు. జూనియర్ అసిస్టెంట్ (పర్సనల్)గా 27 మంది కండక్టర్లకు పదోన్నతులు లభించాయి. అలాగే డిపో కంట్రోలర్లు (డీసీలు), ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు (టిటీఐ-III), ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ల విభాగాలకు చెందిన ఎనిమిది మందికి డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) గా అవకాశమిచ్చారు. పరీక్షల్లో అర్హత సాధించిన వారికి ఈ పదోన్నతులు దక్కాయి. ఈ పదోన్నతుల ప్రక్రియలో భాగంగా గత ఏడాది మే 25న నిర్వహించిన డిపార్ట్‌మెంటల్ రాత పరీక్షతో పాటు, అదే ఏడాది జూలై 27న నిర్వహించిన కంప్యూటర్ స్కిల్ టెస్ట్‌లో అభ్యర్థులు అర్హత సాధించారు.

అభినందనలు: ఎండీ అనిల్‌కుమార్

పదోన్నతులు పొందిన ఉద్యోగులకు ఆర్టీసీ వైస్ చైర్మెన్, ఎండీ డాక్టర్ అనిల్ కుమార్ అభినందనలు తెలిపారు. కొత్త బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ సంస్థ ప్రతిష్టను పెంపొందించాలని సూచించారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఉద్యోగుల ప్రతిభ, అర్హతలకు తగిన గుర్తింపు కల్పించడం ద్వారా వారిలో పని పట్ల మరింత ఉత్సాహం, నిబద్ధత పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

సర్ మధ్యలోనే ఢిల్లీ సీఈవో బదిలీ

న్యూఢిల్లీ: ఢిల్లీలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కీలక దశలో ఉండగా, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సహా ముగ్గురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. సీఈవో అశోక్‌కుమార్‌తో పాటు 2000 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి దిల్‌రాజ్ కౌర్, 2002 బ్యాచ్ అధికారి నిఖిల్‌కుమార్‌లను ఢిల్లీ నుంచి జమ్మూకాశ్మీర్‌కు తక్షణమే బదిలీ చేస్తూ కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈ నెల 18న ఉత్తర్వులు జారీ చేసింది.



ఈసీ నియామకాల విభజిత తీర్పుపై ప్రత్యేక విచారణ చేయం : సుప్రీం

న్యూఢిల్లీ : ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 నాటి చట్టాన్ని సవాలు చేయడాన్ని విస్తృత ధర్మాసనానికి నివేదించాలా లేదా అనే అంశంపై ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన భిన్నాభిప్రా యాలతో కూడిన తీర్పును రీకాల్ చేయాలని కోరుతున్న పిటిషన్‌ను విడిగా విచారించడానికి సుప్రీం శుక్రవారం నిరాకరించింది. ఈ దరఖాస్తును, రిఫరెన్స్ ఉత్తర్వులకు ఎదురైన ఏ సవాలునైనా రాజ్యాంగ ధర్మాసనం పరిశీలించవచ్చని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన బెంచ్ పేర్కొంది. సీఈసీ, ఈసీల నియామక చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లను విచారించడానికి ఇప్పటికే ఈ బెంచ్‌ను ఏర్పాటు చేశారు. భిన్నాభిప్రాయంతో తీర్పునిచ్చిన న్యాయమూర్తుల్లో ఒకరు రిటైరైన తర్వాత కూడా రీకాల్ దరఖాస్తును ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన బెంచ్ పరిశీలించవచ్చని చీఫ్ జస్టిస్ తెలిపారు. జస్టిస్ సతీష్ చంద్రశర్మ వచ్చే వారం రిటైర్ కానున్నారు. న్యాయవాది భూషణ్ మాట్లాడుతూ, రీకాల్ దరఖాస్తును జస్టిస్ దీపంకర్ దత్తా, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ఒరిజినల్ బెంచ్ ముందు విచారణకు పెట్టాలని కోరారు. సెప్టెంబరు 23న ఈ బెంచ్ స్ప్లిట్ తీర్పును ఇచ్చింది.

దక్షిణ మధ్య రైల్వే

మమ్మల్ని అనుసరించండి X@SCRailwayindia
ద.మ.రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

టెండర్ ప్రకటన

టెండర్ నెం.41-ఓఎస్‌డబ్ల్యు-26-27-సీనియర్ డిఇఇ-ఎం-హెచ్‌వైబి, 42-పిఎ-26-27-సీనియర్ డిఇఇ-ఎం-హెచ్‌వైబి, 43-హెచ్‌ఆర్‌డి-26-27-సీనియర్ డిఇఇ-ఎం-హెచ్‌వైబి

PUB/854/26

దిగువ సంతకందారు అయినటువంటి సీనియర్ డిఇఇ/ఎం/హెచ్‌వైబి వారు భారత రాష్ట్రపతి కొరకు మరియు తరపున దిగువ పేర్కొన్న పనుల నిర్వహణ నిమిత్తం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. టెండర్ల యొక్క ముగింపు తేది:15-12-2026, గం.15-00, బిడ్డర్లు వారి యొక్క ఒరిజినల్/రివైజ్ చేయబడిన బిడ్లను ముగింపు తేదీ మరియు సమయం వరకు సమర్పించవచ్చును. ఈ యొక్క టెండర్‌కు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు స్వీకరించబడవు, మరియు ఒకవేళ మాన్యువల్ ఆఫర్లు ముట్టినట్టయితే వీటిని స్వీకరించడం జరుగదు.

క్ర.సం.1, పని యొక్క వివరణ: టెండర్ నెం.41-ఓఎస్‌డబ్ల్యు-26-27-సీనియర్ డిఇఇ-ఎం-హెచ్‌వైబి, హైదరాబాద్ డివిజన్: 1)నిజామాబాద్ వద్ద (ఎన్‌జెడ్‌బి) కొత్త క్రూ లాబీ యొక్క నిర్మాణం- విద్యుత్ ఏర్పాట్లు 2) ఆర్‌పియు ఔట్ పోస్ట్ కార్యాలయం భవనం నిర్మాణం, లాకప్, టాయిలెట్లు మొదలగునవి నిర్మించాలి, వీటితో పాటుగా 06 బెడ్ బారక్స్, లేడీస్ రెస్ట్ రూమ్, కిచెన్‌తో పాటుగా గృహోపకరణాలు తదితరమైనవి ధర్మాబాద్ వద్ద నిర్మించాల్సి ఉంటుంది- విద్యుత్ ఏర్పాట్లు **అంచనా విలువ (రూ.) :82,64,666/- ఇఎండి:** రూ.1,65,300/- **పని పూర్తి చేసేందుకు కాలపరిమితి:** 12 నెలలు, **ముగింపు తేది:** 15-12-2026

క్ర.సం.2, పని యొక్క వివరణ: టెండర్ నెం.42-పిఎ-26-27-సీనియర్ డిఇఇ-ఎం-హెచ్‌వైబి, హైదరాబాద్ డివిజన్: 1) కొత్త ఎంఎంటిఎస్ స్టేషన్ భవనంను డిక్యూఆర్ వద్ద మరియు ప్రస్తుతమున్న ఎంఎక్యూ భవనం యొక్క అభివృద్ధి పనులు మరియు ఎంఎక్యూ& డివైఇ వద్ద టాయిలెట్స్ రిపేరింగ్ మరియు ఏర్పాట్లు చేపట్టాల్సి ఉంటుంది- విద్యుత్ ఏర్పాట్లు 2) ఎస్‌సి-డిహెచ్‌ఎన్‌ఇ సెక్షన్: ప్రతిపాదిత అప్రోచ్‌రోడ్డు యొక్క అభివృద్ధి పనులు మరియు సిటిపి ఏర్పాట్లు 32 మీటర్లు పొడవు మరియు పిఎఫ్ నెం.1 ఫలక్‌నుమ రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేయాల్సి ఉంటుంది- విద్యుత్ ఏర్పాట్లు. **అంచనా విలువ (రూ.) :1,15,15,312/- ఇఎండి:** రూ.2,30,300/- **పని పూర్తి చేసేందుకు కాలపరిమితి:** 12 నెలలు, **ముగింపు తేది:** 15-12-2026

క్ర.సం.3, పని యొక్క వివరణ: టెండర్ నెం.43-హెచ్‌ఆర్‌డి-26-27-సీనియర్ డిఇఇ-ఎం -హెచ్‌వైబి, హైదరాబాద్ డివిజన్: 1) జెడ్ఆర్‌టిఐ/ఎంఎల్‌వై వద్ద డెడికేటెడ్ సూపర్‌వైజర్స్ యొక్క హోటల్ నిర్మాణం- విద్యుత్ ఏర్పాట్లు 2) జెడ్ఆర్‌టిఐ/ఎంఎల్‌వై వద్ద న్యూ లేడీస్ హోటల్ భవనం యొక్క ఏర్పాట్లు - విద్యుత్ ఏర్పాట్లు (జి+1) 3) లేడీస్ హోటల్స్ యొక్క ఆగ్మెంటేషన్ మరియు ప్రస్తుతమున్న జెడ్ఆర్‌టిఐ/ఎంఎల్‌వై వద్ద పొడగింపు పనులను చేపట్టాల్సి ఉంటుంది- విద్యుత్ ఏర్పాట్లు **అంచనా విలువ (రూ.) :1,93,35,322/- ఇఎండి:** రూ.3,86,700/- **పని పూర్తి చేసేందుకు కాలపరిమితి:** 12 నెలలు, **ముగింపు తేది:** 15-12-2026

వెబ్‌సైట్ యొక్క వివరాల కోసం: www.ireps.gov.in

టెండర్ యొక్క పూర్తి వివరాలు లభ్యమయ్యే నోటీసు బోర్డు యొక్క లొకేషన్: సీనియర్ డిఇఇ/ఎం/హెచ్‌వైబి, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్-500071 వారి కార్యాలయం.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ఎం/ హైదరాబాద్

టెండర్ ప్రకటన

PUB/855/26

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరపున సీనియర్ సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికం ఇంజినీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పేర్కొన్న పనుల నిర్వహణ నిమిత్తం ఇ-ప్రొక్యూర్‌మెంట్ విధానం ద్వారా టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం. 1. టెండర్ నెంబర్ మరియు తేది: సి-ఎస్‌జి-36-636, తేది:16-11-2026, ముగింపు తేది:07-12-2026, **పని పేరు:** 1) 8 లంగర్ బ్లాక్ సెక్షన్స్ వద్ద సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో డెడికేటెడ్ ఓఎఫ్‌సి (2×48) ఏర్పాటు చేపట్టడం. (ఎన్‌ఎవిఆర్-సిడిఆర్‌జి, వికెబి-ఎన్ఎన్‌పిడి, కెఎంఎన్‌ఆర్,-యుడిజిఆర్, యుడిజిఆర్-హెచ్‌ఇఆర్, జెటిఎ-పిఎన్‌ఎఫ్, కెహెచ్‌ఎన్‌పి-హెచ్‌ఎల్‌కెహెచ్, హెచ్‌ఎల్‌కెహెచ్-హెచ్‌ఎంబిడి, హెచ్‌ఎంబిడి-హెచ్‌ఎల్‌కె. 2) వీడియో సర్వెలెన్స్ విధానాన్ని 38 నాన్ ఇంటర్‌లాక్డ్ ఎల్‌సి గేట్ల వద్ద ఇండియన్ రైల్వేస్‌లో ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. **అడ్వర్టయిజ్‌మెంట్ అంచనా విలువ:** రూ.15,06,81,654.59 **బిడ్ సెక్యూరిటీ/ఇఎండి:** రూ.30,13,600/-

పూర్తి వివరాల కోసం దయచేసి www.ireps.gov.in వద్ద సందర్శించగలరు.

సీనియర్ డివిజనల్ సిగ్నల్& టెలికం ఇంజినీర్/ కో-ఆర్డినేషన్/ సికింద్రాబాద్

ఇ-టెండర్ నోటీసు నెం.15/డిప్యూటీ సిఎస్‌టిఇ/సి-ఐ/ఎస్‌సి/2026-27, తేది:19-11-2026

PUB/856/26

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరపున డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్-1), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు కాంపిటెంట్ అథారిటీ వారి యొక్క ఆమోదం మేరకు తేది:16-12-2026, మ.గం.15-00 వరకు ఇ-టెండర్ (ఓపెన్)ను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం. 1: టెండర్ నెం.సి-ఎస్‌జి-సి-36-5-247-2026-27, పని పేరు: ఎంఎసిఎల్ఎస్ ఇండోర్ మరియు ఔట్‌డోర్ పనులను ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ సదుపాయంతో పాటుగా తేలాపూర్ స్టేషన్ వద్ద 3వ& 4వ లైన్లలో ఎస్‌సి-వాడి సెక్షన్ వద్ద ఎస్‌సి రైల్వే పరిధిలోని సికింద్రాబాద్ డివిజన్ వద్ద చేపట్టాల్సి ఉంటుంది. **అంచనా విలువ:** రూ.19,03,07,799.02 **బిడ్ సెక్యూరిటీ:** రూ.38,06,200/-

పని పూర్తి చేసేందుకు కాలపరిమితి: 18 నెలలు
1) బిడ్‌డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం దయచేసి www.ireps.gov.in వెబ్‌సైట్ వద్ద లాగిన్ కావలెను.
2) బిడ్ సెక్యూరిటీ చెల్లింపు నగదు రూపంలో డిపాజిట్ చేయాల్సి ఉంటుంది మరియు దీని కోసం ఇ-పేమెంట్ గేట్‌వే ద్వారా బ్యాంక్ గ్యారంటీ బాండ్ ను ఏదైనా షెడ్యూల్డ్ జాతీయ బ్యాంక్ నుంచి పొందవలెను.
3) టెండరర్లు వారి యొక్క ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించాలి, ఈమేరకు టెండర్ ముగింపు తేదీ నుంచి పదిహేను రోజుల్లో సమర్పించాల్సి ఉంటుంది.
4) టెండరర్లు ఏదైనా సవరణ ఉన్నట్టయితే (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది) ఆన్‌లైన్‌లోనే టెండర్ సమర్పణ పిరియడ్ వరకు పరిశీలించు కోవాల్సిందిగా కోరడమైనది.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్-1)/ సికింద్రాబాద్

ఓపెన్ ఇ-టెండర్ నోటీసు నెం.డిప్యూటీ సిఇ/జిఎస్/ఎస్‌సి/10& 1/ఇపిసి/2026/ఓటి, తేది:17-11-2026

PUB/857/26

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరపున దిగువ పేర్కొన్న సంతకందారు దిగువ పేర్కొన్న పనుల నిర్వహణ నిమిత్తం ఇ-టెండర్‌ను ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.:1. ఇ-టెండర్ నెం.10-జిఎస్-ఎస్‌సి-26-ఓటి, పని పేరు: గతి శక్తి, సికింద్రాబాద్: ఎస్‌డబ్ల్యు1: సిర్పూర్-కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్ యొక్క అప్‌గ్రేడేషన్ పనులను ఎస్‌ఎస్‌జి-4 ద్వారా స్టేషన్లతో అనగా కొత్త స్టేషన్ భవనం నిర్మాణంతో పాటుగా పార్సెల్ కార్యాలయం మరియు లిఫ్టు సదుపాయం, సర్క్యులేటింగ్ ఏరియా యొక్క అభివృద్ధి పనులు, రెండో మార్గం యొక్క అభివృద్ధి పనులు, పార్కింగ్ సదుపాయం యొక్క ఏర్పాట్లు, అప్రోచ్ రోడ్డు యొక్క అభివృద్ధి పనులు, ప్లాట్‌ఫామ్ అభివృద్ధి పనులు, సిటిపి ఏర్పాట్లు మరియు సైడ్ డ్రైన్స్ యొక్క నిర్మాణం, ల్యాండ్ స్కేపింగ్. ఎస్‌డబ్ల్యు2: 2 లిఫ్టులు మరియు 2 ఎస్కలేటర్ల యొక్క ఏర్పాటును 12మీ ఎఫ్‌ఓబి వద్ద నల్లగొండ స్టేషన్ వద్ద ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. **టెండర్ అంచనా విలువ మొత్తం:** రూ.18,70,78,872.32, **ధరావత్తు (ఇఎండి) :** రూ.37,41,600.00/-, **పని పూర్తి చేసేందుకు కాలపరిమితి:** 18 నెలలు, ప్రామాణిక అర్హతకు సంబంధించి అలాంటి పనులకు సంబంధించిన స్వభావం: ఏదైనా సివిల్ ఇంజినీరింగ్ వనులు (ట్రాక్ వనులు /జోనల్ వనులు మినహాయించుకొని) **బిడ్ ముగింపు తేది:** 10-12-2026

క్ర.సం.:2. ఇ-టెండర్ నెం.01-ఇపిసి-జిఎస్-ఎస్‌సి-26-ఓటి, పని పేరు: గతి శక్తి యూనిట్, సికింద్రాబాద్: ప్రతిపాదిత రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు (ఆర్‌ఓబిస్) యొక్క నిర్మాణం మరియు దీనితో పాటుగా పరిమిత హైట్ సబ్‌వేస్ (ఎల్‌హెచ్‌ఎస్) పనులు లియన్ లెవల్ క్రాసింగ్ నెం.11 వద్ద కిమీ 346/20-22 హసనపర్తి రోడ్డు-ఉప్పల్ స్టేషన్ల మధ్య కాజీపేట్ బల్లార్షా సెక్షన్ వద్ద హన్మకొండ జిల్లాలో లెవల్ క్రాసింగ్ నెం.16 కిమీ 338/26-28 వద్ద ఉప్పల్-జమ్మికుంట స్టేషన్ల మధ్య హన్మకొండ జిల్లాలో లెవల్ క్రాసింగ్ నెం.17 కిమీ 337/30-32 వద్ద ఉప్పల్ మరియు జమ్మికుంట స్టేషన్లు కాజీపేట-బల్లార్షా సెక్షన్ వద్ద కరీంనగర్‌లో చేపట్టాల్సి ఉంటుంది. **టెండర్ అంచనా విలువ మొత్తం:** రూ.121,31,41,826.05, **ధరావత్తు (ఇఎండి) :** రూ. 24262800.00/-, **పని పూర్తి చేసేందుకు కాలపరిమితి:** 730 రోజులు, ప్రామాణిక అర్హతకు సంబంధించి అలాంటి పనులకు సంబంధించిన స్వభావం: బి-ఓడి-"రైల్వే /మెట్రో/రోడ్డు బ్రిడ్జ్ పని స్టీల్‌తో పాటుగా/కాంపోజిట్/బౌస్ట్రింగ్ గిర్డర్ మరియు/లేదా పిఎస్‌సి గిర్డర్ సూపర్‌స్ట్రక్చర్ వద్ద చేపట్టాల్సి ఉంటుంది. **బిడ్ ముగింపు తేది:** 20-01-2027

టెండర్ షరతులు/ ఇతర వివరాలు మరియు టెండర్ డాక్యుమెంట్లు ఐఆర్ఇపిఎస్ యొక్క వెబ్‌సైట్ ireps.gov.inవద్ద అందుబాటులో ఉంటుంది మరియు వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చును, ఏదైనా సవరణలు ఉన్నట్టయితే వీటి యొక్క సవరణలు పొందవచ్చును.

మా యొక్క సైట్‌ను www.ireps.gov.inవద్ద సంప్రదించగలరు.

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/ గతి శక్తి/ సికింద్రాబాద్

ఇ-టెండర్ ఆహ్వానం ప్రకటన (http://ireps.gov.in ద్వారా) నెం.సిఇ/29/ఐ/జిఎస్/ఎస్‌సి-వాడి/నాన్-ఇపిసి, తేది:17-11-2026

PUB/858/26

భారత రాష్ట్రపతి కొరకు మరియు తరపున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పేర్కొన్న పనుల నిర్వహణ నిమిత్తం సింగిల్ పాకెట్ సిస్టమ్ ఆఫ్ టెండరింగ్ ద్వారా ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.01, ఎన్ఐటి నెం.టెండర్ నెం.08-2026-27-ఇ-జిఎస్-సిఎస్ 17-11-2026, పని పేరు: టెండర్ నెం.08-2026- 27-ఇ-జిఎస్-జిఎస్-ఎలక్ట్రికల్: దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 3వ& 4వ లైన్ల యొక్క నిర్మాణం-షిఫ్టింగ్/ పవర్ లైన్ క్రాసింగ్స్ యొక్క మాడిఫికేషన్ మరియు సమాంతర లైన్లు 1. రాయచూర్-వాడి సెక్షన్ గుంతకల్ -వాడి మధ్య చేపట్టాల్సి ఉంటుంది (జిటిఎల్-వాడి). 2. సికింద్రాబాద్ (సనత్ నగర్) మరియు వాడి కనెక్షన్ నిమిత్తం 3వ & 4వ లైన్లు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో చేపట్టాల్సి ఉంటుంది (ఎస్‌సిఆర్). **అంచనా విలువ:** రూ.రూ.11, 67,45,201/- **ఇఎండి:** రూ.23,34, 900.00/- **డాక్యుమెంట్ ధర:** నిల్ **పని పూర్తి చేసేందుకు కాలపరిమితి:** 12 నెలలు, **ముగింపు తేది:** 14-12-2026, గం.15-00

1) బిడ్‌డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం దయచేసి http://www.ireps.gov.in వెబ్‌సైట్ వద్ద లాగిన్ కావలెను.
2) ధరావత్తు చెల్లింపు మరియు టెండర్ డాక్యుమెంట్ ధర నెట్ బ్యాంకింగ్/ పేమెంట్ గేట్‌వే సదుపాయం ద్వారా ఐఆర్ఇపిఎస్ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించవలెను.
3) టెండరర్లు వారి యొక్క ఆఫర్లను ఆన్‌లైన్‌లో సమర్పించాలి, ఈమేరకు టెండర్ ముగింపు తేదీ నుంచి పదిహేను రోజుల్లో సమర్పించాల్సి ఉంటుంది.
4) టెండరర్లు ఏదైనా సవరణ ఉన్నట్టయితే (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీ చేయబడుతుంది) ఆన్‌లైన్‌లోనే టెండర్ సమర్పణ పిరియడ్ వరకు పరిశీలించు కోవాల్సిందిగా కోరడమైనది.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ కన్‌స్ట్రక్షన్/ సికింద్రాబాద్

A975

తదుపరి టెండరు నిబంధనలు మరియు వివరాలు మరియు టెండరు పత్రాల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in ను దర్శించండి.

PROCLAMATION REQUIRING ATTENDANCE OF DEFENDANT
(ORDER V, RULE 20 of the Code of Civil Procedure)
IN THE COURT OF MS. DEEPALI SHARMA, DISTRICT JUDGE (COMMERCIAL COURT)-03, ROOM NO. 20, PATIALA HOUSE COURTS, NEW DELHI
CASE NO. CS (Comm.)-726/25
VALVOLINE CUMMINS PVT LTD
VS
TALWAR AUTO GARAGES PVT LTD & ORS

To,
1. TALWAR AUTO GARAGES PVT LTD THROUGH ITS DIRECTORS FIRST FLOOR, TALWAR TOWERS – 7-2-31/A, B-31, INDUSTRIAL ESTATE, SANATH NAGAR, HYDERABAD-500018
2. SH. SARAL TALWAR DIRECTOR OF M/S TALWAR AUTO GARAGES PVT LTD, FIRST FLOOR, TALWAR TOWERS – 7-2-31/A, B-31, INDUSTRIAL ESTATE, SANATH NAGAR, HYDERABAD-500018
3. SH. SUNIL TALWAR DIRECTOR OF M/S TALWAR AUTO GARAGES PVT LTD, FIRST FLOOR, TALWAR TOWERS – 7-2-31/A, B-31, INDUSTRIAL ESTATE, SANATH NAGAR, HYDERABAD-500018

WHEREAS above named PLAINTIFF has instituted a suit against you You are hereby summoned to appear before this court in person or by pleader on **02.12.2026 at 10:00 AM** to answer the same.

Take notice that, in default of your appearance on that day before mentioned, the suit will be heard and determined in your absence.

GIVEN under my hand and the seal of the Court, this **24th day of September, 2026.**

District Judge (Commercial Court)-03
Patiala House Courts, New Delhi

MOSCHIP TECHNOLOGIES LIMITED
Regd. Office: 7th Floor, My Home Twitza, TSIIC Hyderabad Knowledge City, Hyderabad, Telangana 500081,India. CIN: L31909TG1999PLC032184
Email: investorrelations@moschip.com; www.moschip.com
Phone:+91-040-66229292, Fax:+91-040-66229393

బుధవారం, 25 నవంబర్, 2026న ఉదయం: 09.00 గంటలకు (ఐఎస్టీకి) జరగనున్న అసాధారణ సర్వసభ్య సమావేశపు ప్రకటనకు సవరణ

మోస్‌చిప్ టెక్నాలజీస్ లిమిటెడ్ ("కంపెనీ")వారు తేది.28 అక్టోబర్, 2026 నాటిఅసాధారణ సర్వసభ్య సమావేశపు ('ఈజిఎం") నోటీసును ("ఈజిఎం నోటీసు"), 03 నవంబర్, 2026న తమ వాటాదారులకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపిణీ చేశారు. ఈ ఈజిఎం, నోటీసులో వివరంగా పేర్కొన్న కార్యకలాపాలను నిర్వహించడానికి, బుధవారం, 25 నవంబర్, 2026న ఉదయం 09.00గంటలకు (ఐఎస్టీకి) వీడియో కాన్ఫరెన్సింగ్ ("వీసీ") / ఇతర దృశ్య-శ్రవణ మాధ్యమాల ("ఓఏవిఎం") ద్వారా నిర్వహించబడనుంది.

ఈజిఎం నోటీసుకు జతచేసిన వివరణాత్మక ప్రకటనలోని కొన్ని అంశాలకు సంబంధించి స్టాక్ ఎక్స్ఛేంజ్(ల) నుండి అందిన సూచనలు/వ్యాఖ్యలకు అనుగుణంగా, కంపెనీ ఈ ఈజిఎం నోటీసుకు సవరణను ("కొర్రిజెండం") దీని ద్వారా జారీచేస్తోంది.

అంశం సంఖ్య-1: వాయవ్య ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వాటాదారులకు, నగదు కాకుండా ఇతర ప్రతిఫలం ప్రాతిపదికన, కంపెనీకి చెందిన 50,38,472 ఈక్విటీ షేర్లను ప్రిఫరెన్షియల్ ప్రాతిపదికన' జారీ చేయడానికి ఆమోదం;

పైన పేర్కొన్న విచారణలు/వ్యాఖ్యల నేపథ్యంలో, ప్రతిపాదిత కేటాయింపుదారులలో ఒకరైన శ్రీమతి మధుర కోల్కూర్ (ప్రతిపాదిత కేటాయింపుదారుల జాబితాలో క్రమ సంఖ్య56), ప్రాధాన్యత ప్రాతిపదికన ఈక్విటీ షేర్లను పొందేందుకు అర్హులు కాదని గుర్తించడమైనది. తదనుగుణంగా, ఆమె పేరును ప్రతిపాదిత కేటాయింపుదారుల జాబితా నుండి తొలగించడం జరిగింది మరియు ఆమెకు కేటాయించవలసిన స్వాప్ షేర్లను (12,214 ఈక్విటీ షేర్లు) ఈ ప్రాధాన్యత జారీ నుండి మినహాయించడం జరిగింది. దీని ఫలితంగా:

(1) ప్రిఫరెన్షియల్ ప్రాతిపదికన జారీ చేయ ప్రతిపాదిత ఈక్విటీ షేర్ల సంఖ్య 50,50,686 నుండి 50,38,472కి తగ్గించబడింది, ప్రతి షేరు ముఖ విలువ రూ.2/- మరియు ధర రూ. 222.14గా అలాగే ఉంచబడింది;
(2) స్వాప్ షేర్ల మొత్తం విలువ రూ.1,12,19,59,388 నుండి రూ.1,11,92,46,170కి సవరించబడింది;
(3) షేర్లను పొందనున్న వారి సంఖ్య 69 నుండి 68కి సవరించబడింది; మరియు
(4) దీనికి అనుగుణంగా నోటీసు మరియు వివరణాత్మక ప్రకటనలో మార్పులు చేయబడ్డాయి; ఇందులో జారీ తర్వాత ఉండబోయే వాటాదార్ల వివరాలు కూడా ఉన్నాయి.

ఈజిఎం నోటీసులో ఎక్కడైనా "50,50,686" ఈక్విటీ షేర్లు (మరియు అక్షరాలలో అదే సంఖ్య), "రూ.1,12,19,59,388" మరియు "69" (ప్రతిపాదిత కేటాయింపుదారులు అని పేర్కొన్న చోట, వాటిని వరుసగా "50,38,472" ఈక్విటీ షేర్లు (యాభై లక్షల ముప్పై ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బై రెండు), "రూ.1,11,92,46,170" (వంద పదకొండు కోట్ల తొంభై రెండు లక్షల నలభై ఆరు వేల నూట డెబ్బై) మరియు "68" ప్రతిపాదిత కేటాయింపుదారులుగా చదువుకోవాలి. ప్రతి పేజీకి సంబంధించిన వివరమైన మార్పులు ఈ సవరణ నోటీసులో మరియు దానికి జత చేసిన అనుబంధాలలో పేర్కొనబడ్డాయి.

ఈ సవరణలో వివరంగా పేర్కొన్న అంశాలు తప్ప, ఈజిఎం నోటీసులోని మిగిలిన విషయాలన్నీ యథాతథంగానే ఉంటాయి. తదనుగుణంగా, సంబంధిత వాటాదారులు, స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు, డిపాజిటరీలు, రిజిస్ట్రార్ మరియు వాటా బదిలీ ఏజెంట్, ఈ-ఓటింగ్ కోసం నియమించబడిన ఏజెన్సీలు, ఇతర అధికారులు, నియంత్రణ సంస్థలు మరియు సమావేశానికి ఆహ్వానించబడిన ఇతర వ్యక్తులందరూ పై సవరణను గమనించవలసిందిగా కోరబడుతున్నారు.

ఈ సవరణ పత్రం మరియు ఈజిఎం నోటీసు యొక్క పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.moschip.com లో, స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్స్ (www.bseindia.com మరియు www.nseindia.com) మరియు రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ యొక్క వెబ్‌సైట్: https://www.kfintech.com లో కూడా అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆదేశాల మేరకు
సం/-
సురేష్ బచ్చలకూర
కంపెనీ సెక్రటరీ
M.No: A39381

ప్రదేశం: హైదరాబాద్
తేది: 21 నవంబర్, 2026

7SEAS ENTERTAINMENT LIMITED
CIN: L72900TG1991PLC013074
Regd Office: 5th Floor, Plot No.92, 93 & 94 Kavuri Hills, Hyderabad, Madhapur, Telangana, India, 500081. Telephone: +91-040-49533636,
Fax No. +91-040-49533636, Website: www.7seasent.com, Email: corp7seasent@gmail.com

నోటీసు - పోస్టల్ బ్యాలెట్

7సీస్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యులకు తెలియజేయడమేమిటంటే, కంపెనీల చట్టం, 2013 ("చట్టం")లోని సెక్షన్లు108, 110 మరియు ఇతర వర్తించే నిబంధనల ప్రకారం; కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్స్ 20 మరియు 22; కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("ఎంసిఏ") జారీచేసిన జనరల్ సర్క్యులర్లు తేది.8 ఏప్రిల్,2020 మరియు 22 సెప్టెంబర్,2025నాటి సర్క్యులర్లతో సహా, వీటిని సమిష్టిగా "ఎంసిఏ సర్క్యులర్లు" అని పిలుస్తారు); సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("**లిస్టింగ్ రెగ్యులేషన్స్**") లోని రెగ్యులేషన్ 44; ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా జారీ చేసిన జనరల్ మీటింగ్‌లపై సెక్రటేరియల్ స్టాండర్డ్ (ఎస్ఎస్-2); మరియు ఇతర వర్తించే చట్టాలు/నిబంధనలకు అనుగుణంగా-13 నవంబర్ 2026నాటి పోస్టల్ బ్యాలెట్ నోటీసును మరియుదానికి సంబంధించిన వివరణాత్మక ప్రకటనను, శుక్రవారం, 20 నవంబర్ 2026న ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా పంపడం కంపెనీ పూర్తి చేసింది. ఈ నోటీసు, బుధవారం, 18 నవంబర్ 2026 ("కటాఫ్ తేదీ") పని రోజు ముగిసే సమయానికి సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీల వద్ద ఉన్న లబ్ధిదారుల రిజిస్టర్‌లో పేర్లు ఉండి, కంపెనీ వద్ద, దాని రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ వద్ద లేదా సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్ల వద్ద తమ ఈమెయిల్ అడ్రస్‌లను నమోదు చేసుకున్న సభ్యులకు పంపబడింది.

ఈ పోస్టల్ బ్యాలెట్ నోటీసు, శ్రీ కిరణ్ కుమార్ బోడ్లా (డిఐఎన్: 07499895) వారిని ప్రత్యేక తీర్మానం ఆమోదించిన తేదీ నుండి ప్రారంభమయ్యే వరుసగా ఐదు సంవత్సరాల రెండవ పర్యాయానికి, కంపెనీ యొక్క నాన్-ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా పునఃనియమించ డానికి, సభ్యుల ఆమోదాన్ని ప్రత్యేక తీర్మానం ద్వారా కోరుతోంది.

ఎంసిఏ సర్క్యులర్‌లకు అనుగుణంగా, పోస్టల్ బ్యాలెట్‌నోటీసు యొక్క భౌతిక ప్రతులు, పోస్టల్ బ్యాలెట్ ఫారాలు లేదా ప్రీ-పెయిడ్ బిజినెస్ రిప్లై ఎన్వలప్‌లు ఏవీ పంపబడలేదు. సభ్యులు ప్రతిపాదిత ప్రత్యేక తీర్మానంపై తమ అంగీకారాన్ని లేదా వ్యతిరేకతను,ఈ దిగువ కాల వ్యవధిలో ఈవిఎస్ఎన్ 261118002 క్రింద సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్(ఇండియా) లిమిటెడ్ ("సిడిఎస్ఎల్") అందించిన రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం ద్వారా మాత్రమే తెలియజేయవచ్చు:

రిమోట్ ఈ-ఓటింగ్ ప్రారంభం	శనివారం, 21 నవంబర్ 2026, ఉ. 9:00 గంటలకు ఐఎస్టీ
రిమోట్ ఈ-ఓటింగ్ ముగింపు	ఆదివారం, 20 డిసెంబర్ 2026, సా.5:00 గంటలకు ఐఎస్టీ

పైన పేర్కొన్న గడువు ముగియగానే, సిడిఎస్ఎల్ ద్వారా రిమోట్ ఈ-వోటింగ్ సదుపాయం నిలిపివేయబడుతుంది. ఆ తర్వాత సభ్యులు తమ ఓటును వేయడానికి అనుమతించబడరు.

పోస్టల్ బ్యాలెట్ నోటీసు మరియురిమోట్ ఈ-వోటింగ్‌కు సంబంధించిన వివరణాత్మక సూచనలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://www.7seasent.com/pdfs/shareholders-meeting/postal-ballot-notice-13-11-2026.pdf, బిఎస్‌ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: www.bseindia.com మరియు సిడిఎస్ఎల్ యొక్క ఈ-వోటింగ్ వెబ్‌సైట్: www.evotingi ndia.com లలో అందుబాటులో ఉన్నాయి.

సభ్యులందరికీ తెలియజేయునదేమనగా:

1) కంపెనీ యొక్క సభ్యుల రిజిస్టర్ ప్రకారం, కటాఫ్ తేది అంటే బుధవారం, 18 నవంబర్ 2026 నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంలో సభ్యులు కలిగి ఉన్న వాటాల నిష్పత్తికి అనుగుణంగా వారి ఓటింగ్ హక్కులు ఉంటాయి.
2) కటాఫ్ తేదీ నాటికి కంపెనీలో వాటాలను కలిగియున్న సభ్యులందరూ భౌతిక రూపంలో లేదా డీమెటీరియలైజ్డ్ (డీమాట్) రూపంలో ఉన్నప్పటికీ, రిమోట్ ఈ-వోటింగ్ ద్వారా తమ ఓటింగ్ హక్కులను వినియోగించుకోవచ్చు.
3) కటాఫ్ తేదీ నాటికి కంపెనీలో సభ్యులుగా లేని వ్యక్తులు, తమకు అందిన 'పోస్టల్ బ్యాలెట్ నోటీసు'ను కేవలం సమాచారం కోసం మాత్రమే పరిగణించాలి.
4) ఒక సభ్యుడు ఏదైనా తీర్మానంపై తన ఓటును నమోదుచేసిన తర్వాత, ఆ ఓటును మార్చుకోవడానికి లేదా తిరిగిఓటు వేయడానికి అనుమతి ఉండదు.
5) నిష్పక్షపాతంగా మరియు పారదర్శకంగా పర్యవేక్షించేందుకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను రిమోట్ ఈ-వోటింగ్ ద్వారా నిర్వహించేందుకు సిఎస్ నవజ్యోతి పుట్టపర్తి, పార్ట్‌నర్, మెసర్స్ పుట్టపర్తి జగన్నాథం అండ్ కో., ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్ (ఎఫ్‌సిఎస్ నెం.9896; సీపీ నెం.16041) గారిని స్క్రూటినైజర్ గా బోర్డు ఆఫ్ డైరెక్టర్లు నియమించారు.
6) పోస్టల్ బ్యాలెట్ ఫలితాలను స్క్రూటినైజర్ నివేదికతో సహా 22 డిసెంబర్,2026, మంగళవారం సా.6 గం.ల ఐఎస్టీ లోపుప్రకటించడం జరుగుతుంది. ఈ ఫలితాలు కంపెనీ నమోదిత కార్యాలయంలో ప్రదర్శించబడతాయి, కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.7seasent.com మరియు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్: www.evotingindia.com లలో ఉంచబడతాయి, అలాగే బిఎస్‌ఇ లిమిటెడ్‌కు తెలియజేయబడతాయి.ప్రత్యేక తీర్మానం,అవసరమైన మెజారిటీతో ఆమోదం పొందినట్లయితే, రిమోట్ ఇ-ఓటింగ్ ముగిసే చివరి తేదీ అయిన 20 డిసెంబర్ 2026, ఆదివారం నాడే ఆ తీర్మానం ఆమోదించబడినట్లుగా పరిగణించబడుతుంది.
7) తమ ఈమెయిల అడ్రస్‌లను ఇంకా నమోదు చేయని సభ్యులు, డీమెటీరియలైజ్డ్ హోల్డింగ్‌ల కోసం తమ సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్ వద్ద లేదా ఫిజికల్ హోల్డింగ్‌ల కోసం కంపెనీ/ఆర్‌టిఏ వద్ద వాటిని నమోదు చేసుకోవచ్చు లేదాఅప్‌డేట్ చేయవచ్చు. పోస్టల్ బ్యాలెట్ నోటీసు కాపీ అవసరమైన వారు లేదా రిమోట్ ఈ-వోటింగ్ ప్రక్రియలో సహాయం కోరే సభ్యులు, తమ ఫోలియో నంబర్ లేదా డిపిఐడి మరియు క్లయింట్ ఐడీని పేర్కొంటూ investors @7seasent.com లేదా info@vccilindia.com అనే ఈమెయిల్‌కు లేఖ రాయవచ్చు.
8) ఈ-వోటింగ్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా ఫిర్యాదులు ఉన్నట్లయితే, సభ్యులు రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అయిన మెసర్స్ వెంచర్ క్యాపిటల్ అండ్ కార్పొరేట్ ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఆరం, డోర్ నెం.4-50/పి-2/57/4ఎఫ్ & 5ఎఫ్ ప్లాట్ నెం. 57, 4వ & 5వ అంతస్తులు, జయభేరి ఎన్‌క్లేవ్, ఫేజ్-2, గచ్చిబౌలి, హైదరాబాద్- 500032. టెలిఫోన్: 040-23818475/23868257 / 35164940. ఈమెయిల్: info@vccili ndia.com.
సభ్యులు సిడిఎస్ఎల్‌ని helpdesk.evoting@cdslindia.com ద్వారా లేదా కంపెనీని corp7seasent@gmail.com ద్వారా కూడా సంప్రదించవచ్చు.

For 7seas Entertainment Limited
సం/-ఎల్. మారుతి శంకర్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01095047

ప్రదేశం: హైదరాబాద్
తేది: 21 నవంబర్, 2026

K&R RAIL ENGINEERING LTD
Regd. Office: 3rd Floor, Sai Krishna, Plot No.797 A, Road No.36, Jubilee Hills, Hyderabad, Telangana, 500033. Contact no.: 040-27000499/ 040-27017660,
Email Id: www.krrailengg.com. CIN: L45200TG1983PLC082576

30.09.2026తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో వాటా ఒక్కింటికి రాబడి మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం 30.09.2026 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2026 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2025 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2026 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2025 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2026 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.09.2026 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2026 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2025 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2026 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2025 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2026 ఆడిట్‌చేసినవి
1	కార్యకలాపాల నుండి ఆదాయం	91.83	169.1	3386.06	260.93	12183.03	14881.49	91.83	169.1	3376.86	260.93	12183.03	14898.93
2	ఇతర ఆదాయం	28.67	36.5	6.97	65.17	7.49	218.5	3.11	8.39	7.78	11.5	9.19	221.32
3	పూర్తి ఆదాయం (1+2)	120.5	205.6	3393.03	326.1	12190.53	15099.98	94.94	177.49	3384.64	272.43	12192.22	15120.25
4	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను & మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-123.09	-20.32	-36.93	-143.41	50.18	-1818.38	-149.16	-55.04	-38.68	-204.2	47.43	-1939.65
5	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-123.09	-20.32	-36.93	-143.41	50.18	-1818.38	-149.16	-55.04	-33.68	-204.2	47.43	-1939.65
6	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-123.09	-20.32	-24.61	-143.41	33.21	-1785.07	-149.16	-55.04	-25.77	-204.2	30.62	-1906.34
7	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్నుతరువాత)	-123.09	-20.32	-24.61	-143.41	33.21	-1785.07	-149.16	-55.04	-25.77	-204.2	30.62	-1906.34
8	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	4180.71	4180.71	3810.89	4180.71	3810.89	4180.71	4180.71	4180.71	3810.89	4180.71	3810.89	4180.71

గమనికలు:
1) 30.09.2026తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు 19.11.2026న నిర్వహించిన సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఆమోదించారు. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన విధంగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఇఎన్‌డి ఏఎస్)ను అనుసరించి ఆర్థిక ఫలితాలు సిద్ధం చేయబడినవి.
2) పైన పేర్కొన్న ఫలితాలు, కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 133 ప్రకారం నిర్దేశించిన 'ఇఎన్‌డి ఏఎస్34 – ఇంటిరిమ్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ గుర్తింపు మరియు మేజర్‌మెంట్ ప్రిన్సిపుల్స్ అందుకు అనుగుణంగా జారీ చేయబడిన సంబంధిత నిబంధనలతో కలిపి మరియు భారతదేశంలో సాధారణంగా ఆమోదించబడిన ఇతర అకౌంటింగ్ సూత్రాలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి.
4) పోల్చుట నిమిత్తం అవసరమైన చోట గత కాలపు గణాంకాలు తిరిగి వర్గీకరించబడ్డాయి.
6) కంపెనీ తన కార్యకలాపాలను నిరంతరాయంగా కొనసాగించగలగడం అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. సమీప భవిష్యత్తులో కంపెనీ పునరుద్ధరణ సాధ్యమని యాజమాన్యం భావిస్తోంది; అందువలన, గోయింగ్ కన్సర్న్‌గా ప్రాతిపదికన పై ఫలితాలను రూపొందించడం జరిగింది.

For K&R Rail Engineering Ltd
సం/-
ఇలియాస్ నాసిర్ ఖాన్
డైరెక్టర్
(DIN: 08060920)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 19-11-2026